
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 30 । ఏప్రిల్ । 2023



51.094 టీఎంసీలు

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 51.094 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కండలేరుకు 300 క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.62,130
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,549
3 శాతం జీఎస్టీతో	రూ.5,715
నవర (8గ్రా)	రూ.45,720

గరిష్టం/కనిష్టం
36.5 /28.5

వాతావరణం

శనివారం గాలిలో 65 శాతం తేమ ఉంది. ఆదివారం వాతావరణంలో ఎలాంటి మార్పులు ఉండవు. సాధారణ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన మంత్రి కాకాణి




వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాకాణి

వెంకటాచలం: మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. జిల్లాతోపాటు వెంకటాచలం మండలంలోని పలు అభివృద్ధిపరమైన అంశాలపై మంత్రి కాకాణితో వెంకయ్యనాయుడు చర్చించారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రానికి కేటాయించిన స్థలానికి సంబంధించిన కోర్టు సమస్యలను అధిగమించి ఆ కేంద్రం అభివృద్ధికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని తెలిపారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

- 795 మంది గైర్హాజరు



ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు

నెల్లూరు(టౌన్): నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్ష ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 19 కేంద్రాల్లో నిర్వహించారు. ప్రవేశ పరీక్షకు 3,561 మందికి గాను 2,766 మంది హాజరయ్యారు. 795 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. డీఈఓ గంగాభవాని, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రామారావు, నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీనివాసరావు జిల్లా అబ్జర్వర్లుగా వ్యవహరించారు. మండల కేంద్రాల్లో జరుగుతున్న పరీక్షను తహసీల్దార్లు స్క్వాడ్ అధికారులుగా తనిఖీ చేశారు.

పాఠశాలల ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు



నెల్లూరు(టౌన్): వేసవి సెలవుల అనంతరం జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు డీఈఓ గంగాభవాని తెలిపారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ పాఠ్యపుస్తకాల డిపోను ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 8 మండలాలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశామని, త్వరలో మిగిలిన మండలాల్లోని జేవీకే-4 స్టాక్ పాయింట్‌కు చేర్చుతామని తెలిపారు.

6 లోపు పెన్షనర్స్ ఈకేవైసీ

నెల్లూరు(బృందావనం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు మే 6వ తేదీ లోపు ఈకేవైసీ చేసుకోవాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎం.గౌస్, ఎస్వీపీఎన్ మూర్తి శనివారం తెలిపారు. ఈ మేరకు నెల్లూరు డివిజనల్ సబ్‌ట్రెజరీ, అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు తెలిపారని వివరించారు. ఈకేవైసీ చేయించుకోని పెన్షనర్లు ట్రెజరీ కార్యాలయాల్లో, నెల్లూరు భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనంలో ఈకేవైసీ చేయించు కోవచ్చన్నారు.

వన్నెతగ్గని వాణిజ్య కేంద్రం..

స్టోన్‌హౌస్‌పేట

జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఇక్కడి నుంచే నిత్యావసర సరుకులు

అదో ప్రముఖ వ్యాపార కేంద్రం. అక్కడ దొరకని నిత్యావసర సరుకులంటూ ఉండవు. ఉప్పు, పప్పు నుంచి సుగంధ ద్రవ్యాల వరకు అన్నీ హోల్‌సేల్ ధరలకే లభిస్తాయి. అదే నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ప్రాంతం. బడా వ్యాపారుల నుంచి నెల వారీ సరుకులు కొనే సామాన్య ప్రజల వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల వారు నిత్యావసర సరుకులు ఇక్కడే కొనుగోలు చేస్తుంటారు. నగరంలో సూపర్ మార్కెట్లు, భారీ మాల్స్ ఎన్ని వచ్చినా ఆరేడు దశాబ్దాలుగా తన ఉనికిని కాపాడుకుంటూ నిరంతర వ్యాపార కార్యకలాపాలతో ఈ వాణిజ్య కేంద్రం కళకళలాడుతోంది.

- హోల్‌సేల్ ధరలకే అన్ని వస్తువులు లభ్యం
- రోజుకు రూ.5 కోట్లకు పైగా వ్యాపార లావాదేవీలు
- రాత్రి సమయాల్లో దిగుమతులు



లారీ నుంచి సరుకులు దిగుమతి చేస్తున్న కూలీలు



వ్యాపార కార్యకలాపాలతో నిత్యం రద్దీగా ఉండే స్టోన్‌హౌస్‌పేట

రోజు వారీ వ్యాపార లావాదేవీలు	
నరుకు	టన్నులు
ఉల్లి	25
బియ్యం	10
వెల్లుల్లి	10
పంచదార	30
బెల్లం	20
పామాయిల్	200
మినపప్పు	50
పెసరపప్పు	10

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నగరంలోని స్టోన్‌హౌస్‌పేట నిత్యావసర సరుకులకు నిలయం. కిలో నుంచి టన్ను వరకు ఏ వస్తువునైనా సరఫరా చేయగల వ్యాపార కేంద్రం. నిత్యం ఎగుమతులు, దిగుమతుల వాహనాల రాకపోకలతో ఈ ప్రాంతం కిక్కిరి ఉంటుంది. జిల్లాలోని చిన్న వ్యాపారులు, చిల్లర దుకాణదారులు స్టోన్‌హౌస్‌పేటకు వచ్చి నిత్యావసర సరుకులు కొనుగోలు చేస్తుంటారు. ఇక్కడ అన్ని వస్తువులు హోల్‌సేల్ ధరలకే లభిస్తాయి. స్టోన్ హౌస్‌పేటలో ప్రతి రోజూ రూ.5 కోట్లకు పైగా వ్యాపార లావాదేవీలు జరుగుతాయని అంచనా.

ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి

ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి స్టోన్‌హౌస్‌పేటకు అన్నిరకాల నిత్యావసర వస్తువులను నిత్యం వ్యాపారులు లారీల్లో దిగుమతి చేసుకుంటారు. కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు, శనగపప్పు దిగుమతి అవుతాయి. కోల్‌కత్తా నుంచి సుగంధ ద్రవ్యాలు, కర్ణాటక నుంచి చింతపండు, కర్నూలు, మహారాష్ట్ర నుంచి ఉల్లిపాయలు, ఉత్తరప్రదేశ్ నుంచి ఆలుగడ్డలు దిగుమతి అవుతుంటాయి. కేరళ నుంచి అల్లం, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెల్లుల్లి వస్తుంటాయి. తూర్పుగోదావరి, కేరళ నుంచి కొబ్బరికాయలు, శ్రీకాకుళం, పలాస, సాలూరు, రాజమండ్రి నుంచి జీడిపప్పు, కర్నూలు నుంచి వంట నూనె, వనస్పతి కాకినాడ నుంచి వస్తుండగా, కొబ్బరినూనె అమలాపురం, కొవ్వూరు, తణుకు నుంచి, పామాయిల్ చెన్నై నుంచి వస్తుంటాయి.

ప్రజలకు ఇబ్బంది లేకుండా..

స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రి 10 గంటల తరువాత లారీలకు స్టోన్ హౌస్‌పేట ప్రాంతాల్లోకి అనుమతి ఉంటుంది. ఆ సమయాల్లో వివిధ రకాల వస్తువులను ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. ఉదయం నుంచి హోల్‌సేల్ వ్యాపారం కొనసాగిస్తుంటారు.

తరతరాలుగా..

స్టోన్‌హౌస్‌పేటలో తరతరాలుగా వ్యాపారం చేసే వారెందరో ఉన్నారు. తాతల కాలం నుంచి చాలా మంది దుకాణాలు కొనసాగిస్తున్నారు. బియ్యం, ఉల్లి, ఆలుగడ్డ, కిరాణా సామగ్రి కాకుండా మసాలాలు, నూనెలు విక్రయించే దుకాణాలు ఎన్నో ఉన్నాయి. అలానే 20 ప్లాస్టిక్ దుకాణాలు, 40 ఆయిల్ దుకాణాలు, 100కి పైగా జనరల్ స్టోర్స్, 30 ఉల్లి, 10 ఆలుగడ్డల విక్రయాల దుకాణాలు, 15 కొబ్బరికాయలు విక్రయించే దుకాణాలు ఉన్నాయి.

వేలాది మందికి ఉపాధి

స్టోన్‌హౌస్‌పేటలో వేలాది మందికి ఉపాధి లభిస్తోంది. హోల్‌సేల్ వ్యాపారులతోపాటు కూలీలు, రిక్షా కార్మికులు, ఆటో, ట్రాలీ, లారీలు, ఎద్దుల బండ్ల వారితోపాటు దుకాణాల్లో పనిచేసే గుమస్తాలు, సూపర్‌వైజర్లు, హెల్పర్లు ఇలా ఎందరో ఈ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. సూపర్ మార్కెట్లు, భారీ మాల్స్ ఎన్ని వచ్చినా స్టోన్‌హౌస్‌పేట ఆరేడు దశాబ్దాలుగా తన ఉనికిని కాపాడుకుంటూ రేయింబవళ్లు వ్యాపార కార్యకలాపాలతో కళకళలాడుతోంది.

నాణ్యమైన నిత్యావసరాలు అందిస్తున్నాం



దూర ప్రాంతాల నుంచి వచ్చే చిన్న వ్యాపారులు కూడా స్టోన్ హౌస్‌పేట నుంచే సరుకులు తీసుకెళ్తుంటారు. అన్నిరకాల నిత్యావసర సరుకులు ఇక్కడ దొరుకుతాయి. ప్రజలకు నాణ్యమైన నిత్యావసరాలు అందిస్తున్నాం.

– శ్రీరామ్ సురేష్, సింహపురి వాణిజ్య విభాగం మండలి అధ్యక్షుడు

దశాబ్దాల నుంచి కొనసాగుతోంది



స్టోన్‌హౌస్‌పేటలో దశాబ్దాల నుంచి హోల్‌సేల్ వ్యాపారం కొనసాగుతోంది. సాధారణంగా ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్క వస్తువు దొరుకుతుంది. అయితే స్టోన్‌హౌస్‌పేటలో మాత్రం అన్ని రకాల నిత్యావసర వస్తువులు దొరుకుతాయి.

– మంచికంటి శ్రీనివాసులు, వాసవి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

వందల కుటుంబాలకు ఉపాధి



కేవలం హోల్‌సేల్ వ్యాపారులు మాత్రమే లాభార్జన పొందకుండా వందల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారు. అందుకే దశాబ్దాలు గడుస్తున్నా ఏ మాత్రం స్టోన్‌హౌస్‌పేట కీర్తి తగ్గడం లేదు.

– దాసా లక్ష్మీనారాయణ, నెల్లూరు జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అధ్యక్షుడు

ఇంటర్‌లో ఫెయిల్‌పై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ యాజమాన్యాల్లో ఫెయిల్‌పై యాక్షన్ ప్లాన్
- విద్యార్థుల వివరాలు సేకరించిన ఇంటర్‌బోర్డు జిల్లా అధికారులు
- రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్స్‌లో రేపటి నుంచి ప్రత్యేక తరగతులు
- వివరాలను నేడు కలెక్టర్‌కు అందజేయనున్న అధికారులు

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ యాజమాన్య కళాశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఫెయిల్ అయిన విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించడంతో ఈ మేరకు రాష్ట్ర ఇంటర్‌బోర్డు ఉన్నతాధికారుల నుంచి జిల్లా ఇంటర్‌బోర్డు కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. తరగతుల నిర్వహణ, రెసిడెన్షియల్స్‌లో అయ్యే ఖర్చులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక తరగతుల నిర్వహణకు అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.

నెల్లూరు(టౌన్): జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య జూనియర్ కళాశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను ఇంటర్‌బోర్డు డీవీఈఓ మధుబాబు, ఆర్ఐఓ వరప్రసాదరావు కళాశాలల వారీగా సేకరించారు. ఈ వివరాలను ఆదివారం కలెక్టర్ హరినారాయణన్‌కు అందజేసి మే 1వ తేదీ నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు అనుమతులు తీసుకోనున్నారు.

ప్రత్యేక తరగతులు

జిల్లాలో 72 ప్రభుత్వ యాజమాన్య జూనియర్ కళాశాలలు ఉన్నాయి. 27 ప్రభుత్వ, 10 మోడల్, 4 ఎయిడెడ్, 12 ఏపీఎస్‌డబ్ల్యూఆర్, ఒక ఏపీటీడబ్ల్యూఆర్, 2 మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెనియల్ కళాశాలలు, 7 కేజీబీవీ, ఒక ఏపీఆర్‌జేసీ, 12 హైస్కూల్ ప్లస్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో 9 వేల మందికి పైగా విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,479 మందికి 2,052 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 4,709 మందికి 2,907 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ లెక్కన సుమారు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 4,229 మంది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. మే 24వ తేదీ నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మే 1వ తేదీ నుంచి ఉదయం 8.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక తరగతులు జరగనున్నాయి. ప్రత్యేక తరగతులకు సంబంధించి మోడల్ ప్లాన్‌ను రాష్ట్ర ఇంటర్‌బోర్డు విడుదల చేసింది. ఆయా కళాశాలల్లో ఒక సబ్జెక్ట్, రెండు సబ్జెక్ట్‌లు, మూడు సబ్జెక్ట్‌లు, ఆ పైన ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను అధికారులు సేకరించారు. ప్రతి 3 రోజులకు ఒక సబ్జెక్ట్‌ను పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు. వచ్చే నెల 18వ తేదీ కల్లా అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించి సిలబస్ పూర్తి చేయనున్నారు. ఆ తరువాత నుంచి రివిజన్, ప్రతిరోజూ సబ్జెక్ట్‌లో ప్రశ్నలపై పరీక్షలు నిర్వహించి విద్యార్థులను అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాల్సి ఉంటుంది.



విద్యార్థులకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ ఆప్షన్

ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించారు. నెల్లూరు నగరంలో విద్యార్థినుల కోసం డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాల, విద్యార్థుల కోసం కేఏసీ జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తున్నారు. అలాగే జిల్లాలో కూడా రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఏ కళాశాలలో ఎక్కువ మంది ఫెయిల్ అయ్యారో ఆ కళాశాలలను ఎంపిక చేసి ఆ కళాశాల విద్యార్థులతోపాటు సమీపంలో ఉన్న కళాశాలల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. రెసిడెన్షియల్ కళాశాలల్లో ప్రత్యేక తరగతులకు హాజరుకానున్న విద్యార్థులకు భోజనం, వసతి, అల్పాహారం, నాన్ రెసిడెన్షియల్ కళాశాలల్లో విద్యార్థులకు స్నాక్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఖర్చులకు సంబంధించి నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యం

జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం. ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 1వ తేదీ నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం. తల్లిదండ్రులు కూడా సహకరించి తమ పిల్లలను ప్రత్యేక తరగతులకు పంపాలని కోరుతున్నాం. ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– డీవీఈఓ మధుబాబు, ఆర్ఐఓ వరప్రసాదరావు

పాఠశాలల్లో పని సర్దుబాటు, డెప్యుటేషన్ల రద్దు

- 1400 మంది తిరిగి మాతృ పాఠశాలలకు..
- నేడు రిపోర్టు చేయాలని ఆదేశాలు

నెల్లూరు(టౌన్): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సంబంధించి అన్నిరకాల పని సర్దుబాటు, డెప్యుటేషన్లను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు శనివారం ఆ శాఖ నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. సంబంధిత ఉపాధ్యాయులు నెల వేతనం పొందుతున్న మాతృ పాఠశాలల్లో ఆదివారం చేరాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఈ విధంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు 1,400 మంది ఉన్నారు. వీరిని గతేడాది డిసెంబర్‌లో వర్క్ అడ్జెస్ట్‌మెంట్, డెప్యుటేషన్లపై ఆయా పాఠశాలలకు బదిలీ చేశారు. అదే విధంగా రూ.2,500 అలవెన్స్‌పై పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్లు, తత్సమాన కేడర్ కన్వర్షన్ పోస్టుల్లో పనిచేసే ఉపాధ్యాయులు యథాస్థానంలో ఉండనున్నారు. పని సర్దుబాటు, డిప్యుటేషన్లపై పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాతృ పాఠశాలల్లో చేరే విషయంలో జిల్లాలోని డిప్యూటీ ఈఓలు, ఎంఈఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చంద్రబాబుకు మతిమరుపు పెరిగింది



మాట్లాడుతున్న మంత్రి కాకాణి, పక్కన ఎమ్మెల్సీలు కల్యాణ్‌చక్రవర్తి, నాగార్జున, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడుకి మతిమరుపు పెరిగిందని, రాజ్యాంగ విలువలను కాలరాసే ఆయన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వాలని సిఫార్సు చేశానని చెప్పడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం విజయవంతంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. 23రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి 1.45 కోట్ల కుటుంబాలు సర్వేలో పాల్గొనగా 1.10 కోట్ల మిస్డ్ కాల్స్ వచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో టీడీపీ సానుభూతిపరులు సైతం తమ ఇళ్లకు సర్వే స్టిక్కర్లను అంటించుకునేందుకు స్వాగతించడం ఆ పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదన్నారు. చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఇతర పార్టీలో గెలుపొందిన వారికి కండువాలు వేసి మంత్రి పదవులు ఇచ్చిన ఆయన రాజ్యాంగ విలువల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్‌చక్రవర్తి, మేరిగ మురళీధర్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, జిల్లా యువత అధ్యక్షుడు మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు టి.సురేంద్రబాబు, నాయకులు డి.భాస్కర్‌గౌడ్, ఎస్.శివప్రసాద్, ఎం.వెంకటశేషయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని



నెల్లూరు(లీగల్): జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడి కేసులు పరిష్కరించుకోవడం ఉభయులకు శ్రేయస్కరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని తన చాంబర్‌లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలతోపాటు సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు మే 13న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఒకసారి రాజీ చేసుకుని పరిష్కరించిన కేసుకు పై కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవకాశం ఉండదన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే కోర్టు ఖర్చులు తగ్గుతాయని, కోర్టు ఫీజులు కూడా తిరిగి ఇస్తారని తెలిపారు. అంతేకాకుండా సంబంధిత కేసులోని వ్యక్తులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. కేసుల పరిష్కారం కోసం నెల్లూరు నగరంలో ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోవూరు, కావలి కోర్టుల్లో యథావిధిగా కేసులను పరిష్కరిస్తారన్నారు. ఆత్మకూరు, ఉదయగిరి కోర్టుల కేసులను ఉదయగిరిలోనే పరిష్కరిస్తారని తెలిపారు. సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేటకు సంబంధించిన కోర్టు కేసులు నాయుడుపేట కోర్టులో పరిష్కరిస్తారన్నారు. గూడూరుతోపాటు కోట కోర్టుకు సంబంధించిన కేసులను గూడూరు కోర్టులో పరిష్కరిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌లో నెల్లూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా అందరూ కృషి చేయాలని కోరారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్) : 126

లేయర్ (లైవ్) : 80

బ్రాయిలర్ చికెన్ : 220

బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 244

లేయర్ చికెన్ : 136

ఏటీఎంలో ఎగిసిన మంటలు

• దగ్ధమైన మెషీన్లు, సామగ్రి

నెల్లూరు(క్రైమ్): నగరంలోని వనంతోపు సెంటర్‌లో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో యూపీఎస్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం మంటలు చెలరేగి మెషీన్లతోపాటు విలువైన సామగ్రి దగ్ధమైంది. ఏటీఎం సెంటర్‌లో రెండు మెషీన్లు ఉన్నాయి. వాటిలో శుక్రవారం బ్యాంక్ అధికారులు రూ.70 లక్షల నగదును పెట్టారు. ఏటీఎం కేంద్రం షట్‌డౌన్ అవడంతో సంబంధిత సిబ్బంది శనివారం ఏటీఎం కేంద్రం వద్దకు వచ్చారు. అప్పటికే లోపల నుంచి దట్టమైన పొగలు బయటకు వస్తుండడాన్ని గమనించారు. యూపీఎస్ బ్యాటరీలు పేలడం, ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో వారు బ్యాంక్ అధికారులకు, అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే రెండు ఏటీఎం మెషీన్లు, ఏసీలు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బ్యాంక్ మేనేజర్ జి.రాయచోటి, ఫీల్డ్ ఆఫీసర్ హేమంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెండు ఏటీఎంలలో రూ.70 లక్షల మేర నగదు ఉన్నట్లు పోలీసు అధికారులకు తెలిపారు. ఏటీఎం మెషీన్లు తెరిస్తేనే నగదు పూర్తిగా కాలిపోయిందా? లేదా అన్న వివరాలు తెలిసే అవకాశం ఉంది.



మైనింగ్ అధికారి నియామకం

నెల్లూరు(సెంట్రల్): జిల్లా మైనింగ్ అధికారిగా కృష్ణా జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాసకుమార్‌ను ప్రభుత్వం నియమించింది. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్‌ను పార్వతీపురానికి, అలాగే మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న సూర్యప్రకాష్ రావును విజయనగరానికి బదిలీ చేశారు. కాగా ప్రస్తుతం ఉన్న ఏడీ మైనింగ్ కార్యాలయం, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం తొలగించి ఆ స్థానంలో జిల్లా మైనింగ్ అధికారి కార్యాలయం మాత్రమే నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియ వచ్చే నెల 1వ తేదీ నుంచి అమలులోకి రానుంది.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

CHANGE OF NAME

I, SHAIK RAMTULL (Old Name) Resident Of D.No.11-33-357/A, Ramalayam Street, Thuffan Nagar, Kavali-524201, SPSR Nellore dt, AP. here by declare that I have changed my name as SHAIK RAMTULLA (New name) S/o.Shaik Masthan Saheb.

EDUCATION

■ Caliber Education' Online English Communication Skills classes for all age groups. For details Contact 9390006358. [HA-29439]

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4205]

HOME TUTION

■ I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్ద / మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమి. 99635 18004. [NA-22012]

■ ఇంటర్, IIT, JEE (మ్యాథ్స్), 10th. అన్ని సబ్జెక్ట్స్ హోం ట్యూషన్ చెప్పబడును. నాకు లెక్చరర్‌గా 15 సం॥ల అనుభవం కలదు. సెల్: 70131 49852, 99634 81102. [NA-5538]

REAL ESTATE

■ ప్లాట్లు కొనబడును. నెల్లూరులోని ఆదిత్య, అపోలో, ద్వారకామాయి, జనచైతన్య మరియు ఇతర లేఅవుట్‌లలోని ప్లాట్లు కొనబడును. సంప్రదించండి: 93464 48054, 79812 46665 [N-1189454]

■ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులోని HIG, MIG, LIG ఇల్లులు లేదా ఖాళీ ప్లాట్లు మరియు దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఖాళీ ప్లాట్లు అమ్మ లేదా కొనదలచిన సంప్రదించండి. 70137 156 83. [NA-22018]

■ నరుకూరు పరిసర ప్రాంతాలలో ఇండ్లు, ప్లాట్లు, ఇంటి స్థలాలు, పొలాలు కొన, అమ్మదలచిన సంప్ర: శ్రీ రేణుకా పుట్టాలమ్మ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ, అన్నం రామచంద్రయ్య. 94406 13669. [NA-10530]

■ పద్మావతి గ్రీన్ సిటీలో విల్లా 1 కోటి 15 లక్షలు. కాకుపల్లి అం॥ 75వేలు, 6వ మైలు అం॥ 80 వేలు. యనమలపాళెం అల్లీపురం రోడ్ అం॥ 1లక్ష 25వేలు. ఇల్లు 75 లక్షలు. 90147 85919. [NA-10537]

■ ఇల్లు కట్టుకొనుటకు స్థలాలు అమ్మబడును. మీకు అనువైన బడ్జెట్‌లో, మరియు వేదాయపాళెం, గోమతి లేఅవుట్, పోస్టల్ కాలనీ, ZP కాలనీ, ఇస్కాన్ టెంపుల్ దగ్గర బిల్డింగ్స్ అమ్మబడును. సెల్: 98842 64739, 95026 85939. [N-785307]

BUILDING CONSTRUCTION

■ అంకణం లక్ష ముప్పై వేలకే క్వాలిటీ మెటీరియల్స్‌తో గృహ నిర్మాణము చేసి ఇవ్వగలము. ఇట్లు : Safe Hands Constructions, NLR. 70758 43557 [NA-5142]

FLAT FOR SALE

■ 2 BHK 1325 sft East/ 3BHK 1685 sft North facing Flats for Sale at Hanuman Junction iskon Temple Road, Nellore. Contact: 9989926090. [C-784779]

■ సెంట్రల్ రెసిడెన్సీ నందు Flat No:410 ఫ్లాట్ అమ్మబడును. సోమశేఖరపురం, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. 98803 58889. [NA-22021]

■ లెక్చరర్స్ కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న Aura Pride అపార్ట్‌మెంటు నందు 2BHK & 3 BHK Flats కలవు. వివరాలకు సంప్రదించండి.9440576773, 9885500474. [N-1189451]

■ మినీ బైపాస్ ఆత్మకూరు బస్టాండు సమీపంలో వెంకట్రామాపురంలో గల అపార్ట్‌మెంట్‌లో 6వ ఫ్లోర్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ఒక చ॥అ॥ 2,599 రూ. సెల్: 77804 73748. [NA-22003]

■ నెల్లూరు, వేదాయపాళెం, తిక్కవరపు లేఅవుట్ Near LLF స్కూల్ Sai Sloka నూతన అపార్ట్‌మెంట్ నందు 3 బెడ్‌రూమ్ (1500 Sqft) కలిగిన ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 99050 50557 [NA-21935]

■ నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989. [NA-21968]

■ వేదాయపాలెం రైల్వే స్టేషన్ తూర్పువైపు మార్బుల్ ఫ్లోర్, లిఫ్ట్ వసతితో 1వ అంతస్థులో 2BHK(1016 Sft) ఫ్లాట్ మరియు 3వ అంతస్థులో ఖాళీ స్థలం (1016 Sft) అమ్మకానికి కలవు. ✆ 94444 43590 [G-565]

FOR SALE

■ Newly Constructed 2BHK Flats For Sale in Iskon city Nellore, Ready to move Owner 8142961601 [WB-3413]

HOUSE FOR SALE

■ నెల్లూరు రైల్వేస్టేషన్‌కి అతి సమీపంలో 4వ మైల్ దగ్గర, సాయి బాలాజీ గార్డెన్స్‌లో తూర్పు వాకిలి, 22 1/2 అంకణాల స్థలలో 100 శాతం వాస్తుతో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇల్లు అమ్మబడును. 98485 66751, 90599 18382. [NA-11408]

LAND FOR SALE

■ నెల్లూరు, తోటపల్లి గూడూరు, మహాలక్ష్మీపురం సెంటర్ (కోడూరు-1)కు అతి దగ్గరలో 10 1/2 ఎకరాల కాలువ పారుదల గల మాగాని పొలం అమ్మబడును. సెల్: 98497 33337. [NA-5536]

■ మాగాణి పొలము 2 పంటలు పండేది 12 ఎకరాలు అమ్మబడును. కాకాయపాళెం గ్రామము, చేజర్ల మండలము, నెల్లూరు జిల్లా. సెల్: 94907 69805, 96401 42908. [N-1231341]

■ పొలం అమ్మబడును. సైదాపురం మండలం ఓరుపల్లి గ్రామంలో గల ఎ. 5.80 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 88976 92463. [NA-10540]

■ నెల్లూరు టౌన్ నుండి 17km, ఆమంచర్లకు దగ్గరగా మామిడి,నిమ్మ,మహాగని మొక్కలతో, 3 బోర్లు, 3 షెడ్లు, 3 ప్రక్కల ఫెన్సింగ్, డ్రిప్ సిస్టమ్‌తో పూర్తిగా డెవలప్ చేసిన 20 ఎకరముల పొలం అమ్మబడును. సెల్: 94417 86275. [N-785302]

PLOT FOR SALE

■ NUDA Approved Commercial Plots for sale on Kanuparthipadu - Nellore Road, Buchi Highway - Nellore. 93469 48665, 63052 56936, 63022 48540. [NA-22022]

■ నెల్లూరు రైల్వేస్టేషన్‌కు 7 కి.మీ. దూరంలో నరుకూరు సెంటర్ SBI ఎదురుగా పూర్తి డెవలప్‌మెంట్‌తో అంకణం 65 వేలకే ప్లాట్‌లు అమ్మబడును. సెల్: 62814 11178, 91214 52347. [NA-11415]

■ నెల్లూరు ఇరగాళమ్మ గుడి రూట్‌లో దొడ్ల డైరీ దగ్గర 25, 27, 50 అం॥ DTCP ప్లాట్లు కలవు. అన్ని డెవలప్‌మెంట్స్‌తో కేవలం అం॥ 35వేలు మాత్రమే. నో మీడియేషన్. సెల్: 70329 55446. [NA-22015]

■ నెల్లూరు, ధనలక్ష్మీపురంలో కార్నర్ ప్లాటు అమ్మబడును. చైతన్య కాలేజి రోడ్డు. నో బ్రోకర్స్. సంప్రదించండి: 88976 92463. [NA-10539]

■ ధనలక్ష్మీపురం మెయిన్ రోడ్డుకి 200 అంకణముల North Facing Commercial Open Plot కలదు. అంకణము: 3.50 లక్షలు. సెల్: 99499 21853, 63037 24464. [N-785305]

■ నెల్లూరు నుడా పరిధిలోని DTCP అప్రూవల్ లేఅవుట్ అన్ని వసతులతో అంకణం 45వేల నుండి 2 లక్షల 50వేల వరకు. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. సెల్ : 63005 35661. [N-785435]

■ నెల్లూరు, పొదలకూరు రోడ్, కొత్తూరు కరెంట్ ఆఫీస్ గోడ ప్రక్కన తిరుమల లేఅవుట్ లో రోడ్డుకు రెండో ప్లాట్ పడమర ఫేస్ 2 ప్లాట్లు అమ్మబడును. సెల్: 77802 45485. [NA-5539]

■ బుచ్చిరెడ్డిపాళెం ధరణి అవెన్యూ New Layoutలో 30 Feets రోడ్స్, డ్రైనేజ్, కరెంట్‌తో 5,00,000 కే ప్లాట్స్ అమ్మబడును. వివరాలకు సంప్ర: 63006 92596, 80081 64175. [NA-10529]

■ పొదలకూరు రోడ్డు, కావేరి నగర్ దగ్గర అంజనీ లేఅవుట్ నందు ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99593 38039, 94408 25851. [NA-10532]

■ నెల్లూరు ప్రపోజ్డ్ RTC బస్టాండు మరియు శిల్పారామం దగ్గర, నారాయణ, రావూస్ విద్యా సంస్థల సమీపంలో బుజబుజనెల్లూరులో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్స్ అమ్మబడును. 83098 85522. [NA-5130]

■ ధనలక్ష్మీపురం, బాలాజి నగర్‌లో 15 అంకణాలు, కాకుపల్లి ఫామ్ కోస్టు Plot No-77, సింధు తపోవనంలో 2,3,4, గుండ్లపాళెం రోడ్డులో 9,21 ఇతాక స్కూల్ ఎదురు, Plot No-210 ప్లాట్లు అమ్మబడును. సెల్: 98664 10052. [N-1227236]

SHOP FOR SALE

■ నెల్లూరు ఆచారి వీధిలో డోర్ నెం: 18/6/34 షాప్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర: 89777 89111, 88851 97250. [N-785309]

TO-LET

■ For Rent at K.K. Square near Damro show room, mini-by pass road, annamaiah circle,1500 sft,1st floor, for offices. Contact: 9347100701 [NA-041]

■ ఇస్కాన్ సిటీ నెల్లూరు SERENE WOODS అపార్ట్‌మెంట్ నందు 5వ ఫ్లోర్‌లో 1600 Sqft , 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ బాడుగకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 92478 40427. [NA-5144]

■ కమర్షియల్ బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ మొత్తం 1850 Sqft బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. పొగతోట, మయూరి హోటల్ వెనుక, నెల్లూరు. 90002 82220, 88850 92220. [NA-5145]

■ గోడౌన్ రెంట్‌కి: పెద్దపడుగుపాడు, GNT రోడ్ ఆనుకుని 7500 sft, (50 x 150) కమర్షియల్ గోడౌన్ (with big open space) బాడుగకు కలదు. సెల్: 70133 32153, 97015 15664. [NA-10535]

■ నెల్లూరు-2 నవాబుపేట మెయిన్‌రోడ్ ఫేసింగ్ రెసిడెన్సీలకు, డెంటల్/హోమియో హాస్పిటల్స్‌కు, ఏజెన్సీలకు, గోడౌన్స్‌కు క్రింద 900Sft, పైన 800 Sft గల బిల్డింగ్ బాడుగకు. 63057 67506. [NA-034]

■ నెల్లూరు సప్తగిరి కాలనీలో నందు గ్రౌండ్ ఫ్లోర్ 3 BHK, 1st ఫ్లోర్‌లో 3 BHK గల ఇండిపెండెంట్ న్యూహౌస్ మొత్తంగా/విడివిడిగా కానీ ఫ్యామిలీ/ఆఫీసులకు అద్దెకు కలదు. సెల్: 94407 74241. [NA-21910]

■ డా॥ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరా మనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కిమిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-799369]

WANTED FOR RENT

■ Wanted Building, Land 500 to 1000 sq ft For rent in & Around Nellore. Agents Also Welcome 9884700187 [IA-008]

SERVICES

■ Franchise Opportunity: Beats fitness & Aerobics Studio (GYM). Nellore Branch running since 5 years. Further details Contact : 95534 55553, 93933 08999. [NA-22014]

■ బిజినెస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5143]

■ హోటల్ వి.ఆర్.గ్రాండ్ ఇన్: మా వద్ద వెజ్ & నాన్ వెజ్, ఇండియన్, చైనీస్, తందూరి, బిరియాని, పుల్కాలు, బటర్‌నాన్, మీల్స్, ఆన్‌లైన్ కలదు. నెల్లూరు. 87123 32959, 0861 2332959. [N-1226146]

■ మీ సంస్థలకు కావల్సిన అన్ని రకముల మ్యాన్ పవర్ & సెక్యూరిటీ కొరకు కాల్ చేయండి. Mega Group Man Power & Security. Contact: 70326 10569, 70931 25169. [NA-5529]

BUSINESS OFFER

■ Hot Summer Sale:- Price 7000/- 41.M.B 250GB.H.D 2GB RAM 19' Monitor K.B Mouse with 1month Warrnty Chakali Street VRC @Center Cell: 9848047639 [WB-4324]

■ ప్రముఖ షవర్మా (Food & Beverages) కంపెనీకి ఫ్రాంఛైజీ పార్ట్‌నర్స్ కావలెను. ఏరియాలు: నెల్లూరు, కావలి, ఇతర అధిక ఆదాయం కల ఫ్రాంఛైజీల కొరకు సంప్ర: 93906 54211. [N-1216496]

■ అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

MARRIAGE SERVICES

■ శ్రీరస్తు మ్యారేజ్ బ్యూరో : గత 20 సం. అనుభవంతో అన్ని కులములు, మతముల వారికి త్వరగా మంచి సంబంధము చూపబడును. 1st & 2nd మ్యారేజ్ సంబంధములు చూడబడును. ఫీజు, ఇతర వివరములకు సంప్ర: 63057 09040. [NA-1536]

OLD AGE HOME

■ పిల్లలకు, వృద్ధులకు 24/7 సేవ చేయుటకు అనుభవం కల్గిన మగ/ఆడ కేర్ టేకర్స్‌ను మీ ఇంటి వద్దకు పంపబడును. డాక్టర్ ఓల్డ్ ఏజ్ హోం, 8019997719, 8985299321. [T-1323]

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1325]

TOURS & TRAVELS

■ కర్ణాటక యాత్ర: 20.5.23 తేది 8 రోజులు. టికెట్ 12499. కేరళ, తమిళనాడు యాత్ర 2.6.23 తేది. 6 రోజులు. టికెట్ 9499 (ac బస్సు, రూం, భోజనం). కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-21937]

WANTED

■ Wanted Mathematics and Science Teachers fro VI to X Classes. Contact SRK School. Ph: 77990 12456. [N-785438]

■ Wanted female Receptionist. Qualification : Minimum 10th. Age: Below 40 Years. Contact : 74163 01858. [NA-5532]

■ Wanted Teachers to Teach 1st to 7th Class English, EVS and Hindi. Further Details Contact: 63049 52583. [NA-22000]

■ Wanted Full time Teachers to Teach VI - X th Classes All subjects. Sal: 20000 to 30000. Contact : 94402 66743. [NA-2464]

■ Wanted Staff: Telecallers (F) - 4, Receptionist (F) - 2, Wardens (M&F) - 4, Floor Incharge (M) - 5. Further Details Cont: 87909 02737, 63006 86382. [NA-5533]

■ WantedASO's&TelecallingExecutives. (M/F). Retd Employees. Qlf: 10th/ Inter/ Degree. Salary + Allowence : 19k + T.Bonus = 40k. Cont: 95813 42694, 93924 48967. [NA-5534]

■ Wanted System Male or Female Operators. Qlf: Degree Freshers. Time: 9:30 AM to 6 PM. Location: Nellore town only. Cell: 72888 03402, 90307 43622. [NA-11425]

■ Urgently Required Female Tele Callers and Male Executives also for bank purpose in Nellore. Further details Contact: 80191 63118. [NA-10536]

■ Wanted Female Tele Callers, Any Degree, Salary Upto 10,000/- Job Location: Nellore, Master Minds Junior College. Contact: 92487 33309 [G-4212]

■ Communication Skill trainers. Qly:Any UG/PG, Age : Below 30Years, Sal: 15k-25k Send CV to hr.zealcareers@gmail.com. Contact: 95333 83800, 97005 52483. [P-1233671]

■ Varalakshmi Automobiles Pvt.Ltd., (Commercial Vehicle Division) Nellore requires 1) Asst. Manager, Service Any Degree,min 5yrs exp. 2)Asst. Electrician: Qlf: Diploma/ ITI. with 1 Yrs. exp. 3) Asst.Mechanic, Qlf:Diploma/ ITI. with 2 Yrs.exp. Any Graduate with Min.1 Yr. Send your resumes to: vlautohr@gmail.com Contact: 8096696647,7337320151 [NA-51]

■ Varalakshmi Automobiles Pvt.Ltd., (TATA Cars Division) Nellore requires 1) Service Manager: Any Degree, with min 8-10 yrs Experience 2) Service Advisor: Qlf: Diploma/ITI.with 2 Yrs.exp. 3) Sales Executives, Nellore, Any Graduate with Min.1 Yr. 4) Computer Operators, Car Workshop, 5) Accounts,With 2 yrs exp. 6) Team Leader, Sales (Nellore, Kavali, Naidupeta, Sulluru peta): Any Graduate with Min.5 Yr. Send your resumes to: vlautohr@gmail.com Contact: 80966 96647, 7337320151 [NA-50]

■ రేబాలలో ఇంటర్ స్టూడెంట్‌కి Civics, Economics, Commerce హోమ్ ట్యూషన్ చెప్పేందుకు టీచర్ కావలెను. శాలరీ : 15000 (20 డేస్). సెల్: 99497 27231. [N-785308]

■ GMR Real Estate కంపెనీ నందు పని చేయుటకు టెలికాలర్స్ స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 90109 24999, 97052 06999. [N-1231342]

■ ఆసియా మొబైల్స్ యాక్సెసరీస్ షాపు నందు (లస్సీసెంటర్,ట్రంకురోడ్డుదగ్గర) పని చేయుటకు అనుభవం గల సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయ జీతం ఇవ్వబడును. సంప్ర: 93471 10899. [NA-040]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 9063132743 [G-785893]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786202]

■ నెల్లూరులోని ప్రముఖ షోరూం నందు పని చేయుటకు అకౌంటెంట్ కావలెను. వివరాలకు సంప్ర: 93979 70533, 91212 84992. [N-1189455]

■ ఇద్దరు మనుషులు ఉన్న ఇంట్లో ఇంటి పని వంట పని చేయడానికి కావలెను. నెల్లూరులో. వివరాలకు సంప్రదించండి: 99895 45554. [N-785306]

■ ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు టెక్నీషియన్స్,జూనియర్ అసిస్టెంట్స్ కావలెను. అర్హత : 10, ఇంటర్, ఐటిఐ. వివరాలకు సంప్రదించండి. సెల్:8639752176, 8639752177. [NA-22023]

■ G.V.K. Honda Bike షోరూం నందు పని చేయుటకు మేనేజర్ & ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవం : సుమారు 1 సం॥ అర్హత: డిగ్రీ. సెల్: 99850 53087. [N-1231384]

■ నెల్లూరు నగరంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12 గం.డ్యూటీ: 11500జీతం.నెలకు4సెలవులు. చదువు:10 పాస్/ఫెయిల్. వయస్సు:50 సం.లోపు. 90141 08784. [N-1231414]

■ విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (చదువు: డిగ్రీ, Computer Knowledge),ల్యాబ్‌టెక్నీషియన్, నర్సులు, ఆయమ్మలు కావలెను. 9948545299,77023 94666. [N-1226249]

■ లోటస్ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్. GNM, B.Sc నర్సింగ్, OT ఆపరేషన్ థియేటర్ స్టాఫ్, Pharmacy with PCI సర్టిఫికేట్, రిసెప్షనిస్ట్ కావలెను. 91212 82909. [N-1231315]

■ రిచ్ స్టైల్ జెంట్స్ & కిడ్స్ రెడిమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. మంచి జీతం కలదు. కోఆపరేటివ్ బ్యాంక్ కాంప్లెక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. 98488 63180. [NA-048]

■ SecureSecurity Servicesనెల్లూరు నారాయణరెడ్డిపేట, దామవరం పరిసరాల్లో పని చేయుటకు సెక్యూరిటీ ASOలు, సెక్యూరిటీ గార్డులు కావలెను. 99595 98279, 80748 01447. [NA-22019]

■ టెలికాలర్స్ (F), లేడి బ్యాక్‌గ్రౌండ్ వాయిస్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, Photoshop Designers. 15K + Incentives. పొగతోట, నెల్లూరు. సెల్: 91602 00300. [NA-2834]

■ మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (8 గం॥ డ్యూటీ, జీతం + ఇన్సెంటివ్స్ = 30వేలు & TA) Qlf: డిగ్రీ - PG. నెల్లూరు సిటీ వారికి మాత్రమే. సెల్: 72076 85169. [NA-5535]

■ శుభమస్తు షాపింగ్ మాల్‌లో పని చేయుటకు అనుభవం కలిగిన Accountant మరియు Male హెల్పర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కలదు. 72072 16528. [NA-22010]

■ BM రెడ్డి పెట్రోల్‌బంక్ - పొదలకూరు రోడ్డు, నెల్లూరు నందు పని చేయుటకు బాయ్స్, గర్ల్స్ కావలెను. మంచి జీతం. నెల్లూరుటౌన్ మరియు పరిసర ప్రాంతాల వారు సంప్ర : 94402 78152. [NA-044]

■ రిసెప్షనిస్ట్ (Male) కావలెను. మాగుంట లేఅవుట్‌లోని మా హోటల్ నందు పనిచేయుటకు 10th లేదా ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్ర॥ 99499 11159 [NA-046]

■ నెల్లూరు, B.V. నగర్‌లోని హోల్‌సేల్ స్టేషనరీ సూపర్‌మార్కెట్ షాపు నందు హెల్పర్స్‌గా పని చేయుటకు లేడిస్ & జెంట్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించండి. సెల్: 99851 57449. [NA-2455]

■ వెజిటేబుల్ కటింగ్ మాస్టర్స్-4, దోస మాస్టర్స్-4 సప్లయర్స్-4 కావలెను, శ్రీ దుర్గా హోటల్, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, సంప్ర: 9581208206, 9397945988. [NA-5138]

■ దయాబెటిక్ & హవాయి చెప్పల్స్ తయారు చేయుటకు టెక్నీషియన్ కావలెను. ఆన్‌లైన్ సర్వీసెస్, అన్ని రకముల ఇన్సూరెన్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 99856 43543. [NA-5123]

■ ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-21986]

■ 10th పాసైన స్త్రీ/పు॥లు మీ ప్రాంతాల్లో ఉంటూ ప్రముఖ బీమా, రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఏజెంట్లుగా కావలెను. జీతం : 15వేలు. సితార కన్సల్టెన్సీ. 83746 99751. [NA-5503]

■ Nellore లో Internet Cable Work హెల్పర్స్ & Technicians కావలెను. (Field Work) Salary: 12,000-16,000. Cell : 9963386499 [NA-5525]

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయగలవారు కావలెను. Mega Group Man Power & Security. 7032610569, 7093125169. [NA-5527]

■ నెల్లూరులోని బాలాజి సిరామిక్ టైల్స్ షాపు నందు పని చేయుటకు 10th చదివిన బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ కలదు. సంప్ర: 98493 13006. [NA-10538]

■ సేల్స్ గర్ల్స్, బిల్లింగ్ సెక్షన్‌కు హెల్పర్స్ లేడీస్ రెడిమేడ్స్ షాపు నందు పని చేసేందుకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95788 91510. [NA-21931]

■ సేల్స్ గర్ల్స్, సేల్స్‌మెన్స్, బిల్లింగ్ సెక్షన్ లేడీస్, హెల్పర్స్ రెడీమేడ్ షాప్ నందు కావలెను.డే అండ్ నైట్ వాచ్‌మెన్స్ కావలెను. సంప్ర: 94454 54786, 93986 44232. [NA-21933]

■ కిడ్స్ రెడిమేడ్స్ మరియు శారీ సెక్షన్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 97040 23331. [NA-21934]

■ 5సం॥ అనుభవమున్న లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కం అకౌంటెంట్ కావలెను. 20వేలు జీతం. Qlf:Degree-PG. Contact: Mega Mart, B.V.Nagar. 72075 96519. [NA-5528]

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను 12 గం॥ డ్యూటీ. జీతం 11,000+ బోనస్ 45సం॥ లోపు వయసు ఉండాలి. 7288004466, 7288004477, 7288008855. [NA-11419]

■ ముత్తుకూరు ప్రముఖ AC రెస్టారెంట్లో స్టీవార్డ్‌గా పనిచేయుటకు అనుభవం గలవారు కావలెను. జీతం : 15,000/-, టిప్స్ 200/- నుంచి 300/- వరకు వస్తాయి. ఫోన్ : 83099 15445, 94903 19998 [V-6125]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ నెల్లూరులో షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను, Quali: డిగ్రీ మరియు సర్వీస్ టెక్నీషియన్ Quali: డిప్లొమా, ITI, ✆ 99890 33307. [T-987]

■ నెల్లూరులో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ఆఫీసులో పనిచేయుటకు రికవరీ ఆఫీసర్స్ కావలెను. జీతం : 15,000 ✆ : 95502 78106 [R-5827]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K. విజయవాడ ఫోన్ : 9640528899 / 9640648899 [HA-99]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901 [HA-10733]

■ ఒక చిన్న కుటుంబంలో స్థిరంగా ఉండి వ్యాపారంలో సహాయ పడుటకు కనీస విద్యార్హత కలిగిన వారు కావలెను. ఫోన్: 7013171592 [HA-93183]

■ మా కంపెనీ నందు మీ ఇంటి వద్ద నుండి పనిచేయుటకు పార్ట్‌టైం/ ఫుల్ టైం టెలికాలర్స్ మరియు టీం లీడర్స్ వెంటనే కావలెను. జీతం: 16,000 నుండి 18,000, అర్హత:10th+ఫోన్ 9059200742, 8886821363 [HA-113]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995984445 [HA-114]

■ నెల్లూరులోని మా మెడికల్ షాపులో పని చేయుటకు క్యాషియర్ కం కంప్యూటర్ ఆపరేటర్, జూనియర్ & సీనియర్ సేల్స్‌మెన్, కస్టమర్ కోఆర్డినేటర్ (M/F), అకౌంటెంట్ కావలెను. 90323 05411, 96185 39314. [NA-047]

■ కావలెను: AC టెక్నీషియన్ (అనుభవజ్ఞుడు), గృహ పరిరక్షక వ్యక్తి (అనుభవజ్ఞుడు), పని మనిషి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల జీతం (10k-20k). JB ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీస్, B.V.నగర్, నెల్లూరు. 95055 45829. [NA-22004]

■ గౌతమి ఎలక్ట్రానిక్స్‌లో LED, TVలు, హోమ్ థియేటర్స్, Stabilizers ను సేల్స్ చేయుటకు వాకుచాతుర్యం కల్గిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. జీతం 15000 to 20000 + TA + DA. 63002 33491, 81426 84284 [NA-22006]

■ నెల్లూరు,సంతపేటలోని ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు వాటర్‌క్యాన్లు డెలివరి చేయుటకు ఆటో డ్రైవర్లు ఇద్దరు, ఒక హెల్పర్ కావలెను. జీతం:15వేలు. నిజాయతీగా క్రమం తప్పకుండా పని చేసే వారు మాత్రమే సంప్ర: 83286 66341. [NA-5530]

■ హైదరాబాద్ నందు క్రిస్టియన్ హోంకేర్ సర్వీస్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకోవటానికి M/F ఆయాలు కావలెను. మంచి జీతం, వసతి, భోజనం. ఫోన్ : 9030777509, 8077030288 [HA-1436]

■ SLN రియల్ ఎస్టేట్ సంస్థ నందు తిరుపతి, నెల్లూరు జిల్లా పరిసర ప్రాంతాలలో పని చేయుటకు మార్కెటింగ్ ఏజెంట్లు ఫుల్‌టైం / పార్ట్ టైం కావలెను. వయస్సు: 25 to 65. ఆకర్షణీయమైన కమీషన్ + ఇన్సెంటివ్స్ కలదు. వివరాలకు సంప్రదించండి : 70327 36622. [NA-1544]

■ DHL International Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు క్యాబిన్ క్రూ లోడింగ్ full సర్వీసెస్ Office Admin Supervisors, Ground Staff, Team Leaders కావలెను. Q: 10th to any Degree , డిప్లొమా ITI, Age: 18+ 35, Food + Room free. Salary: 25,000/- to 32,000/- Ph: 81255 60645 [B-762887]

■ డ్రైవర్ కావలెను : మా సంస్థలో పని చేయుటకు ఆటోమేటిక్ గేర్ సిస్టమ్ గల కారును తోలిన అనుభవం కలిగిన వారు కావలెను. జీతము నెలకు 18,000/-. ఆసక్తి గల వారు 01.05.2023 సోమవారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు సంప్రదించగలరు. శ్రీ సాయి అంజన చిట్ ఫండ్స్, శ్రీ ఈశ్వరి ట్రేడర్స్ షాప్ పక్క వీధి, బ్లూ ఫాక్స్ బార్ అండ్ రెస్టారెంట్ దగ్గర, బి.వి.నగర్, నెల్లూరు. 99083 58288. [NA-1756]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.